కథ

# అమ్మ తీర్పు

**ఎన్.ఎమ్. రాజేశ్వరి**

"ఆరేసుకోబోయి పారేసుకున్నాను... అమ్మగారూ! అంట్లెయ్యండి'' అంటూ వచ్చింది శాయిలు ఉరఫ్ శిరీష. (శాయిలు పేరు బాగాలేదని శిరీషగా మార్చుకుంది)

''ఏమిటే! ఈ రోజు మాంచి ఉషారుగా ఉన్నావు?'' అంది నీరజ గిన్నెలు సర్ది సింకులో వేస్తూ

''జానకమ్మగారూ! రేపు మేము చిరంజీవి కొత్త సినిమాకి మార్నింగ్‌షోకి వెడుతున్నాము'' అంది ఆనందంగా బరాబరా గిన్నెలు తోముతూ ''అంటే రేపు ప్రొద్దుట పనికి రావన్నమాట!'' అంది నీరజ అత్తగారు శాంతమ్మ. డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని కాఫీ తాగుతూ ''రేపొద్దుటే కాదు. రేపు సందేల కూడా పనికి రాను'' అంది కోపంగా శాయిలు ఉరఫ్ శిరీష శాంతమ్మ గారికేసి చూస్తూ.



''ఏం పాపం! సాయంకాలం ఏమయిందట?'' అంది శాంతమ్మ తాగిన కాఫీ గ్లాసు సింకులో పడేస్తూ.

''సినేమా వచ్చిన్నాడే పొద్దుటేల ఆటకి టిక్కెట్లు దొరకడం అంటే అంత ఈజీ అనుకున్నారేటి? క్యూలో నిలబడి ఎంత యుద్ధం చేయాల? కొప్పు ఊడిపోద్ది. జాకెట్టు సిరిగిపోద్ది'' అంటూ యుద్ధ భంగిమలు అభినయించి మరీ చూపించింది.

శాయిలు గిన్నెలు తోమటం తాత్కాలికంగా పక్కన పెట్టేసి. ''అంత జాకెట్లు చింపుకొని వచ్చిన రోజే పని మానేసి మరీ సినిమా చూడడం అంత అవసరమా?'' అంది సాగదీస్తూ శాంతమ్మ.

''అవసరమే. నాకు అవసరమే'' కోపంగా అంది శాయిలు. గిన్నెలు విసురుగా శబ్దం చేస్తూ సింకులో పడేస్తూ ''చిరంజీవి ఫాన్స్ మొదటి రోజు మొదటాట కెల్లకపోతే అవమానం కాదేటి? అయినా - ఇయ్యన్నీ మీకెందుకు? నేను అమ్మగారితో మాట్లాడుతున్నాను.

అమ్మగారు రేపు నేను పనికి రాను'' అంది తెగేసి చెబుతున్నట్లు. ''అదట్లా నన్ను నిర్లక్ష్యం చేసి మాట్లాడుతుంటే

చూస్తూ వూరుకుంటాదే?'' కోపంగా అంది శాంతమ్మ.

నిస్సహాయంగా ఇద్దరినీ చూస్తూ నిలబడ్డ కోడలిని చూస్తూ ''అమ్మగారూ నేనెడతన్నా'' అంటూ నీరజకి చెప్పి వెళ్లిపోయింది శాయిలు శాంతమ్మగారి వైపు నిర్లక్ష్యంగా చూస్తూ.

''నా ఖర్మ. పని వాళ్ళకి కూడా అలుసయిపోయింది నా బ్రతుకు'' నెత్తి కొట్టుకుంటూ తన గదిలోకి వెళ్లిపోయింది శాంతమ్మ.

చేసేదేమీ లేక సోఫాలో కూలబడి పోయింది నీరసంగా నీరజ. దాదాపు ప్రతిరోజు పని మనిషికి, అత్తగారికి యుద్ధం సీనే. తను, భర్త ఉద్యోగాలకి వెళ్లిపోతే ఇంట్లో మిగిలేది అత్తగారు. ఆవిడకు, పనిమనిషికి క్షణం పడదు. పనివాళ్లు ఆవిడని లక్ష్య పెట్టరు. నాకెందుకని ఈవిడ ఊరుకోదు. సాయంత్రం ఆఫీస్ నుండి అలసిపోయి ఇంటికి వచ్చేటప్పటికి సమస్య సిద్ధం. దీనికి పరిష్కారం ఎప్పటికో! నిట్టూర్చింది నీరజ.

''ఏమిటీ? అలా వున్నావు? పని మనిషి గొడవేనా?'' నవ్వుతూ అడిగాడు నిరంజన్ బట్టలు మార్చుకుంటూ.

''మీకు నవ్వుగానే ఉంటుంది. ఇద్దరి మధ్య నేను ఛస్తున్నాను. బయట ఆఫీసులో పని ఒత్తిడి. ఇంటికి వస్తే యుద్ధకాండ. అయినా ఈ వయసులో మీ అమ్మగారికి పని వాళ్లతో గొడవ ఎందుకు? హాయిగా కృష్ణా, రామా? అంటూ కూర్చోక!' అంది కోపంగా నీరజ.

''నీకు అమ్మ గురించి తెల్సుకదా నీరజా! నాన్న మమ్మల్ని విడిచి వెళ్లిన దగ్గర నుండి అమ్మ అన్నీ తానై నన్ను పెంచింది. ఆవిడ మనసు కష్టపడితే ఇంకొక చోటికి వెళ్లడానికి ఎవరున్నారు చెప్పు. ఏకైక పుత్రుడ్ని కదా! మనమే కాస్త ఓపిక పట్టాలి. నువ్వు టెన్షన్ పడకు. నేను చూస్తాను కదా! పద. అన్నం వడ్డించు అమ్మను పిలుస్తాను'' అనునయంగా అన్నాడు నిరంజన్.

''అమ్మా! భోం చేద్దాంరా!'' గుమ్మం ముందు నిలబడి అన్నాడు నిరంజన్.

''నాకు ఆకలిగా లేదు. మీరు తినండి'' విసురుగా అంది శాంతమ్మ ఇటు పక్క నుండి అటు పక్కకు తిరిగి పడుకుంటూ.

''నీకు ఆకలి ఎందుకులేదో నాకు తెల్సమ్మా! రా! భోజనం చేస్తూ మాట్లాడుకుందాము'' తల్లి చేయిపట్టుకుని లేవదీస్తూ అనునయంగా అన్నాడు.

''ఆ! మాట్లాడటానికి ఏముంది? ఈ ఇంట్లో నేనొక పనికి మాలిన దాన్నియిపోయాను'' ముక్కు చీదుతూ అంది శాంతమ్మ.

''ఆఫ్టరాల్ ఒక పని మనిషి మాటల్ని పట్టుకొని ఎందుకమ్మా అంత బాధపడతావు? మేమేమైనా అంటే బాధ పడాలి కాని'' కుర్చీలో కూర్చో బెడుతూ అన్నాడు నిరంజన్.

''బాధ పడనా మరి? ఇంత బతుకు బతికి ఇంటి వెనకాల చచ్చినట్టు – చివరకి పనిమనిషితో మాటలు పడాల్సి వచ్చింది. అది అంతలేసి మాటలంటూంటే దాన్ని ఏమీ అనకుండా చోద్యం చూస్తూ నిల్చుంది నీ పెళ్లాం'' అంది కోపంగా కోడల్ని చూస్తూ.

''బాగుంది! మీరు మీరు పోట్లాడుకొని మధ్యలో నన్ను లాగుతారేమిటి? ఎవరికని చెప్పను? కరవమంటే కప్పకి కోపం! విడవమంటే పాముకి కోపం'' నెయ్యి వడ్డిస్తూ అంది నీరజ.

''అదిగో అదిగో! చూశావా? గుర్రం – గాడిద ఒకటి చేసి మాట్లాడుతోంది మీ ఆవిడ! నేనూ – పనిమనిషి ఒకటా?'' విసురుగా అంది శాంతమ్మ.

''అమ్మా ! నేనూ శాయిలుతో మాట్లాడతాను. నీతో గొడవ పెట్టుకోవద్దని చెబుతాను. నువ్వు భోం చెయ్యి'' అన్నాడు నిరంజన్ కంచం తల్లిముందుకు తోస్తూ. ''అంటే దాన్ని బతిమాలతావా? అంత ఖర్మేం పట్టలేదు'' విసురుగా అంది శాంతమ్మ కొడుకుతో.

''నేనేమీ బతిమాలనమ్మా! మా అమ్మ మాట వినకపోతే పని మానెయ్యమని వార్నింగ్ ఇస్తానంతే'' నచ్చ చెబుతున్నట్టు అన్నాడు నిరంజన్. తాత్కాలికంగా శాంతించింది శాంతమ్మ.

అమ్మయ్య! తుఫాను వెలిసింది. మనసులో అనుకున్నారు నీరజ నిరంజన్‌లు.

మర్నాడు – ఆ మర్నాడు కూడా పనిలోకి రాలేదు శాయిలు. కాలింగ్ బెల్ మ్రోగడంతో తలుపు తీసిన శాంతమ్మని నిర్లక్ష్యంగా ఒక చూపు చూసి లోపలికి వెళ్లింది శాయిలు ఉరఫ్ శిరీష. కొడుకు వైపు కోపంగా చూస్తూ లోపలికి వెళ్లింది శాంతమ్మ. లోపల ఉషారుగా సినిమా ముచ్చట్లు నీరజకి చెబుతూ పనిచేస్తోంది శాయిలు. రెండు రోజులు పనికి రానందుకు పని మనిషిని కోడలు తిడుతుందని


## క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్
## HOTEL SOUTHERN

### ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ

ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతి తెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ

HOTEL SOUTHERN™ style. comfort. enjoy.

"HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, Business Centre, కామత్ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో, అసలైన తెలుగు భోజనం లభించును.

Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Domestic Airport*

**For online booking, log on to www.hotelsouthern.com**

### క్రొత్త ఢిల్లీలో
## విజయవాడ రెస్టారెంట్

On 1st Floor, Southern Travels Buildings, Karol Bagh, New Delhi-05.

ఇడ్లీ, MLA పెసరట్టు, వడ, దోశ ( కొబ్బరి & అల్లం పచ్చళ్ళు, కారంపొడి, నెయ్యి, సాంబారులతో )

విజయవాడలోని బాబాయి హోటల్, శీను రెస్టారెంట్‌లలో లభించే ఫలహారములు మీకు ఢిల్లీలోని మా రెస్టారెంటులో లభించును.

**Lunch & Dinner** - ఆవకాయ, గోంగూర, టొమోట పచ్చళ్ళు, బందరు లడ్డు, చక్కెరపొంగలిలతో రుచికరమైన తెలుగు భోజనం

## ఉత్తర భారతావని విహార యాత్రలు
## మరియు పుణ్యక్షేత్రాల దర్శనం

| TOURS | Duration | Frequency | Fare: Rs. |
|---|---|---|---|
| ■ City Tour - Delhi | 1 Day | Daily | 200/- |
| ■ Delhi ■ Haridwar ■ Rishikesh | 1 Day | Daily | 650/- |
| ■ Jaipur ■ Agra ■ Mathura **by Volvo** | 2 Days | Mon./Wed./Fri. | 2,300/- |
| ■ Mussoorie ■ Haridwar ■ Rishikesh (A.C.) | 3 Days | Mon. / Fri. | 2,800/- |
| ■ Shimla ■ Kullu ■ Manali **by Volvo** | 7 Days | Mon./Thu./Sat. | 9,000/-* |
| ■ Badrinath ■ Kedarnath ■ Haridwar | 7 Days | Mon./Wed./Fri. | 8,000/-* |
| ■ Yamunotri ■ Gangotri ■ Badrinath ■ Kedarnath ■ Haridwar ■ Rishikesh | 11 Days | Wed./Fri. | 12,000/-* |
| ■ Allahabad ■ Varanasi ■ Bodh Gaya | 8 Days | 1st & 3rd Sat. | 8,900/-* |

*For more information & Reservations please contact* * with Veg. Food

SOUTHERN TRAVELS™ happy holidaying...



Winners of National Tourism Award as "Best Domestic Tour Operator" in India from the Ministry of Tourism, Govt. of India.



**SOUTHERN TRAVELS PVT. LTD.**
*(Recognised by Ministry of Tourism, Govt. of India) Since 1970*

No. 7, Mustafa Towers,
Near Hotel Ayodhya Centre,
Lakdi-ka-pul, **Hyderabad - 04.**
**Tel.: 2331 8866, 2330 7933**
**Mobile: 98480 25536**
e-mail: hyd@southerntravels.in

Governorpet, **Vijayawada - 02.**
**Tel.: 257 6624, 257 4771,**
**Mobile: 98481 52623,**

Dwarakanagar, **Vizag - 16.**
**Tel.: 274 5565, 254 1099,**
**Mobile: 98481 52663,**

**Book online through www.southerntravelsindia.com**
**Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets**




ఆశపడిన అత్తగారికి ఆశాభంగమే అయింది. అలాంటి సూచనేమీ లేకపోగా లోపలి నుండి కోడలు – శాయిలు నవ్వులు వినిపించడంతో ఒక్కసారిగా తను ఒంటరినయిపోయిన భావనతో అసహనంగా టీవీ ఛానల్స్ తిప్పసాగింది.

''ఎందుకు శాయిలూ! అదే శిరీషా! పెద్దమ్మగారితో గొడవ పడతావు? ఏదో పెద్దావిడ. ఆవిడతో కాస్త నెమ్మదిగా...'' నిరంజన్ మాట పూర్తి కాలేదు. వెంటనే అందుకుంది గది ఊడుస్తున్న శాయిలు ''ఆయమ్మగారికి అక్కర్లేనిదంటూ లేదండి. అన్ని ఇసయాల్లో నానున్నానంటూ వేలెడతారు. మీరు, అమ్మగారే నన్నొక్క మాట కూడా అనరు. మీ అమ్మగారు మాత్రం అత్తమాను నన్ను కంట్లో యెట్టేసుకుంటారు'' అంది చీపురు చెయ్యి త్రిప్పుతూ.

''ఏదో పెద్దావిడ. నువ్వే కాస్త సర్దుకోవచ్చుగా!'' చెప్పబోయాడు నిరంజన్.

''మీరు సెప్పండి సర్దుకుంటాను. మీ యావిడగారిని సెప్పమనండి సర్దుకుంటాను. అంతే కానీ, మీ అమ్మగారంటే పడేది లేదు. నా జీతం నాకిచ్చేయండి. యెల్లిపోతాను'' చేతిలో చీపురు కట్ట కింద పడేస్తూ విసురుగా అంది శాయిలు.

అంతా గుమ్మంలో నిలబడి చూస్తూ ఏదో అనబోయిన నీరజని వారిస్తూ – ''ఆ అమ్మాయికి జీతం ఇచ్చి పంపెయ్యి'' అన్నాడు నిరంజన్. ''చేసే దాన్ని పంపేశారు. ఇప్పుడు ఉన్న పళంగా ఎవరు దొరుకుతారు? తెల్లారితే ఆఫీసు'' కోపంగా అంది నీరజ. ''ఏం చేస్తాం! సెక్యూరిటీ వాడికి మళ్ళీ ఫోన్ చేసి ఎవరినైనా పని మనిషిని పంపమని చెబుతాను'' అన్నాడు నిరంజన్ ఫోన్ దగ్గరకి నడుస్తూ.

రెండు రోజుల తర్వాత సాయంత్రం కాలింగ్ బెల్ మ్రోగడంతో తలుపు తీసింది నీరజ. ''పనిమనిషి కావాలన్నారట!'' పాన్ నములుతూ అడిగింది ఆ అమ్మాయి. ''ఔను. లోపలికి రా'' అంది నీరజ దారి ఇస్తూ.

లోపలికి అడుగు పెట్టి అందర్నీ కలియజూసింది పనిమనిషి. పనులు వివరించ సాగింది నీరజ. ''ఇంట్లో ఎవరెవరుంటారు?'' మధ్యలో అడిగింది పనిమనిషి కిళ్ళీ నములుతూ ''నేను, మా వారు, అత్తయ్యగారు'' అంది నీరజ ఎందుకున్నట్టు ఆశ్చర్యంగా చూస్తూ.

''ఈ అమ్మగారు కూడా ఇక్కడే వుంటారా?'' ప్రశ్నించింది పని మనిషి శాంతమ్మకేసి చూస్తూ.

''ఆ! ఇక్కడే వుంటాను. నీకేమైనా అభ్యంతరమా?'' ప్రశ్నించింది శాంతమ్మ కోపంగా. ''ముసలాళ్లున్న ఇళ్ల కాడ నాను పని సెయ్యను'' తెగేసి చెప్పింది పనిమనిషి. ''నీ కేమిటి ఇబ్బంది?'' ఆశ్చర్యంగా అడిగింది నీరజ.

''ఇబ్బంది కాక మరేటండి? పొద్దంతా ఇంటికాడ కూకొని అక్కడ తుడవ లేదు. ఇక్కడ తోమ లేదు అని ఎనకెనకే తిరుగుతూ నసపెడుతుంటారు. ముసలోళ్ల నస నాను పడలేను బాబు!'' అంటూ వెళ్లిపోయింది పనిమనిషి. నీరజ ఏం మాట్లాడాలో తెలియక పనున్నట్టు వంటింట్లోకి వెళ్లిపోయింది. చేసేది లేక శాంతమ్మ తన గదిలోకి వెళ్లి వీక్లీ తిరగెయ్య సాగింది. చూపులు పుస్తకం మీద ఉన్నాయే కాని ఆలోచనలు అంతం లేకుండా పరిగెడుతున్నాయి. ఏమిటిది? ఇలా ఎందుకవుతోంది? తను వచ్చి సంవత్సరం కావస్తోంది. ఇప్పటికి నలుగురైదుగురు పని వాళ్లు మారారు. అందరూ తనతో గొడవపడి మానేసిన వాళ్లే. తాను నిజంగా వాళ్లని వేధిస్తోందా? తాను తన ఊరిలో వున్నపుడు పని వాళ్లతో ఇలాంటి గొడవ ఎప్పుడూ లేదే. సంవత్సరాల తరబడి పని చేసే వాళ్లు. అమ్మగారు అంటూ గౌరవంగా చూసేవారు. తను కూడా వాళ్లని తక్కువగా చూడలేదు. వాళ్ల పిల్లల చదువులకు, మందులకు సాయం చేసేది. పాత బట్టలు అవీ ఇచ్చేది. కాని ఇక్కడేమిటి? పిల్లలు బాగా చూసుకుంటున్నారన్న ఆనందం లేకుండా పని వాళ్ల బాధ ఎక్కువయిపోయింది. అసలు తను పిల్లల దగ్గరకి ఇప్పుడే రానని చెప్పింది. ఎక్కడి వారు అక్కడ వుండడమే మేలు. ఎవరి స్వేచ్ఛ స్వతంత్రాలు వారికుంటాయి. అని ఎంత చెప్పినా పిల్లలు విన లేదు.

ఉద్యోగం వున్నన్నాళ్లు ఒంటరిగా వుండడం తప్ప లేదు. రిటైరయ్యాక కూడా ఒక్కదానివి ఇక్కడెందుకు? వయసు మీద పడుతున్న కొద్దీ మనిషి తోడు అవసరమవుతుంది. అయినా నిన్నిలా ఒంటరిగా వదిలి వెడితే మాకు బాధగా వుంటుంది. అని పిల్లలు అనటంతో వాళ్లని బాధ పెట్టటం ఇష్టం లేక వాళ్లతో వచ్చింది.

ఎవరికైనా వచ్చాక పిల్లలతో సరిపడక పోవచ్చును. కాని తనకేమిటి? పనిమనిషితో పడక పోవటం? ఎవరైనా వింటే నువ్వుతారు కూడా. కాని ఈ సమస్య ఎంత చికాకు కలిగిస్తోంది అందరికీ! పని వాళ్లని పని చెయ్యక పోతే అడగటం కూడా తప్పేనా? తన కోడలు అడిగితే జవాబు తిరగబడి చెప్పరు. కాని తను అడిగితే మాత్రం వెంటనే పెడసరంగా మాట్లాడతారు. అంటే తను వాళ్లకి జీతం ఇవ్వట్లేదు కాబట్టి అడిగే అధికారం లేదా? తనకీ ఇంటితో సంబంధం లేదా? ఆలోచించిన కొద్దీ బుర్ర వేడెక్కసాగింది.

చూస్తుండగా వారం తిరిగొచ్చింది. పని మనిషి కుదర్లేదు. ఇంటి పనితో పాటు పని మనిషి పని కూడా మీద పడటంతో సతమతమవుతోంది నీరజ. తను ఇంటి పనిలో కొంత సాయం చేసినా పని మనిషి పని ఎక్కువవడంతో నీరజకు పని వత్తిడి ఎక్కువయ్యింది. ఇదంతా తన వల్లేనని లోలోపల మధనపడ సాగింది శాంతమ్మ.

ఆ మరుసటి రోజు మధ్యాహ్నం కొత్త పనిమనిషి తలుపు తట్టడంతో తలుపు తీసిన శాంతమ్మను నవ్వుతూ పలకరించింది. అది చూడగానే ప్రాణం లేచి వచ్చింది శాంతమ్మకి. ఇల్లంతా చూపించి చెయ్యాల్సిన పనులు వివరంగా చెప్పింది. ఆ అమ్మాయి కూడా ఉషారుగా కబుర్లు చెబుతోంది. ఆ అమ్మాయి కలుపుగోలుతనం చూసి ఈ అమ్మాయి మంచిదిలాగే వుంది. నాతో బాగానే మాట్లాడుతోంది అని తృప్తి పడింది శాంతమ్మ.

మాటల మధ్యలో పని మనిషికి అర్థం అయింది. ఈ ఇంట్లో శాంతమ్మ కొడుకు కోడలు వుంటారని, శాంతమ్మ కొత్తగా రిటైరై వచ్చిన అడిషనల్ మెంబర్ అని. వెంటనే మాటలు ఆపి ''అమ్మగారు వచ్చాక వస్తాలెండి'' అనివెళ్లిపోయింది.

అప్పటిదాకా నవ్వుతూ మాట్లాడి సడెన్‌గా ఎందుకు వెళ్లిపోయిందో తెలియక అయోమయంలో పడింది శాంతమ్మ. మరుసటి రోజు ఉదయం ఆ అమ్మాయి రావడం, నీరజతో మాట్లాడి పనిలో కుదరడం చకచకా జరిగి పోయాయి. ఈ అమ్మాయితో గొడవ రాకుండా జాగ్రత్తగా వుండాలి. తనకు తానే హెచ్చరించుకుంది శాంతమ్మ అనుకొని ఆరువారాలైనా కాలేదు. గొడవ రానే వచ్చింది.

''రెండు రోజుల నుండి చూస్తున్నాను. బాల్కనీ తుడవకుండా వదిలేస్తున్నావే?'' ప్రశ్నించింది శాంతమ్మ కొత్త పనిమనిషి ముత్యాలుని.



ఆవిడకేసి ఒక చూపు చూసి జవాబివ్వకుండా తన పని తను చేసుకుపోతోంది ముత్యాలు. ''నిన్నే అడిగేది. మాట్లాడవే?'' కోపంగా అంది శాంతం నశించిన శాంతమ్మగారు.

''ఇయ్యాల పొద్దెక్కింది. రేపు తుడుస్తా'' విసుగ్గా జవాబిచ్చింది ముత్యాలు. ''ఆ కాస్త తుడవడానికి ఎన్ని గంటలు పడుతుంది? నిన్న తుడవ లేదు. మొన్న తుడవ లేదు'' ఇంకా ఏదో అనబోతోంది శాంతమ్మ.

''మీ కెందుకమ్మా ఇయన్నీ! నా పనేదో నేను సేసుకుంటాను. మధ్యలో మీరు కల్పించుకో మాకండి'' తెగేసి చెప్పింది ముత్యాలు. నిర్ఘాంతపోయింది శాంతమ్మ. ''అదేమిటి? జీతం ఇచ్చినప్పుడు పని చెయ్యకపోతే అడగరా?'' ఆశ్చర్యం, కోపం కల గలపిన స్వరంతో ప్రశ్నించింది శాంతమ్మ. ''జీతం మీరేవన్నా ఇత్తన్నారా? లేదు గందా! మరెందుకడుగుతారు ఇయన్నీ! నేను నీరజమ్మ గారికి చెబుతాలెండి'' చేతులు తిప్పుతూ చెప్పి గొణుక్కుంటూ వెళ్ళిపోయింది.

ముత్యాలు వెళ్ళిన వేపే చూస్తూ నిల్చుండి పోయింది శాంతమ్మ. అంటే తను జీతం ఇవ్వట్లేదు కాబట్టి ప్రశ్నించే హక్కు లేదా? తను ఈ ఇంట్లో మెంబరు కాదా! ఎందుకు పని వాళ్ళు తనను వేరు చేసి చూస్తున్నారు? ఈ నిర్లక్ష్యాన్ని తను భరించలేక పోతోంది. అంతేకాదు. ప్రతి పనిమనిషి తన కోడలితో ఏవో గుసగుసలు – తనను చూసి ఆపెయ్యడం చాలాసార్లు గమనించింది. తన గురించి తన కోడలికేమైనా చెబు తున్నారా? అసలు చెప్పటానికి తనేమి చేసిందని! అక్కడికీ ఉండబట్టలేక కోడల్ని అడి గేసింది తమ పనిమనిషి ఏమిటి చెబుతోంది. కోడలు మాట దాటేసింది కాని చెప్ప లేదు. ఈ పనివాళ్ళు తనకు పిల్లలకు మధ్య లేని పోని సమస్యలు సృష్టిస్తున్నారా? ఎటొచ్చినా తనకే గదా! దీనికి ఏదో ఒక పరిష్కారం ఆలోచించాలి. అనుకుంది సాలో చనగా శాంతమ్మ.

ఎదురు చూసిన ఆదివారం రానే వచ్చింది. సాయంత్రం టీ తాగి అందరూ విశ్రాంతిగా కూర్చున్నారు. ''నేను వేరే ఇల్లు తీసుకొని ఉందామనుకుంటున్నాను'' ఎలాంటి ఉపోద్ఘాతం లేకుండా అంది శాంతమ్మ. అర్థం కానట్లు ప్రశ్నార్థకంగా చూశాడు నిరంజన్. ''అదే నేను ఇక్కడే వేరు ఇల్లు తీసుకొని ఉందామని అనుకుం టున్నాను'' అంది శాంతమ్మ స్థిరంగా. ''ఏమయింది?'' అడిగాడు నిరంజన్ తల్లిని, భార్యని మార్చి మార్చి చూస్తూ.

''ఇక ముందు ఏమీ కాకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాను'' అంది శాంతమ్మ.

''అంటే మా దగ్గర నీకు కష్టంగా వుందా? నీకు మేము ఏమైనా కష్టం కలిగిం చామా?'' ప్రశ్నించాడు తల్లిని బాధగా ''లేదు లేదు'' ఖంగారుగా బదులిచ్చింది శాంతమ్మ.

''మీరు నాకు కష్టం కలిగించలేదు. నా వల్ల మీకు కష్టం కలగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాను. నా కాలక్షేపం నేను చేసుకోగల స్థితిలో ఉన్నా – పిల్ల లతో సంతోషంగా కలసి గడపాలన్న అభిప్రాయంతో ఏకీభవించే మీ దగ్గరకు వచ్చాను. అయితే నేను రావటం వల్ల అమ్మ వచ్చింది అనే ఆనందం కలగాలి గాని తల నొప్పి కాకూడదు. కారణం ఏదైనా ప్రస్తుతం జరుగుతున్నది అదే. మీరు నన్ను బాగా చూసుకుంటున్నారు. కాని నేను ఇక్కడ ఇమడలేక పోతు న్నాను. నేను ఇక్కడికి వచ్చింది నా ఒంటరితనాన్ని దూరం చేసుకోవటానికి. కాని రోజు మొత్తం మీద ఏ రెండు మూడు గంటలో తప్ప మిగిలిన సమయ మంతా ఒంటరినే కదా! ప్రొద్దుట ఆఫీసుకు వెళ్ళి రాత్రికి వస్తారు. ప్రొద్దుటే బ్రేక్ ఫాస్ట్ దగ్గర, రాత్రి భోజనాల దగ్గర తప్ప అందరూ కలసి గడపడానికి సమయం ఏది? నేను మిమ్మల్ని తప్పు పట్టట్లేదు. మారుతున్న జీవన శైలి, ఉరుకుల పరు గుల జీవితాన్ని అందుకోవాల్సిన దశలో మీ తరం వుంటే – వయసుడిగి నెమ్మ దిగా కూడ దీసుకొని అడుగులు వేసే దశలో మా తరం వుంది. మా కోసం మీ పరుగు ఆపలేరు. పరుగులతో మేము మిమ్మల్ని అందుకోలేము. ఈ రెండు తరాలు సమాంతరంగా సాగవలసినవే కాని, సమానంగా నడిచేవి కావు. పూర్వం ఉమ్మడి కుటుంబాలుండేవి. కాని, ఇప్పుడు కుటుంబం అంటే భార్య, భర్త, పిల్లలు. అంతే వృద్ధాప్యంలో తల్లితండ్రులు వచ్చి కలిసినా వాళ్ళు అదనపు సభ్యులే అవుతారు. ఆఫీసులో అడిషనల్ పోస్టు లాగ. అసలు వారికుండే హోదా, గౌరవాలు వీరికుండవు సమాజంలో. ఒకప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు అనే వారు. తర్వాత మేమిద్దరం – మా కిద్దరు అన్నారు. ఇప్పుడు మేమె కరు మాకొకరు అంటున్నారు. తాము కన్న బిడ్డలనే సాకలేక కుదిస్తూ వస్తున్న రోజుల్లో తమను కన్న వారిని చూసుకోవాలని ఉన్నా చూసుకొనే తీరిక ఏది? మనుషులు దూరంగా ఉన్నా ఫరవాలేదు. మనసులు దూరం కాకుండా వుంటే చాలు. ఒక చోట వుండి అపార్థాలు, తగ వులు తెచ్చుకునే కంటే దూరంగా వుండి వ్యక్తిత్వాన్ని, అభిమానాన్ని నిలుపుకోవడం మంచిది కదా! అయినా నేను వేరే ఊరికి వెళ్ళట్లేదు కదా! ఈ ఊళ్ళోనే ఇక్కడికి దగ్గర లోనే వేరు ఇల్లు తీసుకొని వుంటాను. ఒక్క ఫోన్ కాల్‌తో ఒకరి కొకరం అందుబాటు లోనే వుంటాము. తీరికైనప్పుడు, శెలవు రోజుల్లో మీరు నా ఇంటికి రావచ్చును. నేను మీ ఇంటికి రావచ్చును. ''నా ఇల్లు'' చూశావా! నా అనే పదం మనిషికి ఎంత ఆత్మబలాన్నిస్తుందో. నా ఇల్లు, నా భర్త, నా పిల్లలు, నా సంసారం ఇలా నాది అని అనుకోవటం లోనే గొప్ప తృప్తి వుంది. 'మన' అని మనం అనుకున్నా – పనిమనుషుల్లాటి వాళ్ళు ఎందరో ఇది నీది కాదు అని గుర్తు చేస్తూనే వుంటారు. ఒంటరిగా, స్వతంత్రంగా జీవించడం అలవాటు యిన దాన్ని. ఇప్పటి నుండి మీకు బరువుగా, సమస్యగా వుండడం నాకు ఇష్టం లేదు. ఊళ్ళోనే కదా! ఎప్పుడవసరం అయితే అప్పుడే రావచ్చును. అంతవరకు మీరు మీ ఇంట్లో హాయిగా ఉండండి. 'నా ఇంట్లో నేను హాయిగా వుంటాను'' అని తన నిర్ణయాన్ని తెలియజేసి వెడుతున్న శాంతమ్మని చూస్తూ వుండిపోయారు నీరజ, నిరంజన్‌లు.

*


చిరునామా:
ఎస్.ఎమ్.రాజేశ్వరి
ఇ-513, ఐ.ఆర్.సి.ఓ.ఎస్.
సి.జి.హెచ్.ఎస్.
ఫ్లాట్ నెం. 14, సెక్టర్ 18/ఎ, ద్వారక న్యూఢిల్లీ - 110075



సంతానలేమి, సెక్స్ సమస్యలు

సంతానలేమి, సెక్స్ సమస్యలకు అన్ని మందులు వాడి ఫలితం లేక విసిగి పోయూరా? సెక్స్ సమస్యలు, వీర్యకణాలు '0' వున్నవారికి, తక్కువగా వున్నవారికి, స్త్రీలలో లోపాలకు, IUI,IVF,ICSI అవసరం లేకుండానే ప్రముఖ ఆయుర్వేద స్పెషలిస్ట్ డా॥నరసింహా MD ద్వారా ప్రత్యేక వాజీకరణం చికిత్స చేయబడును.

సాయిబాలాజి సంతాన సాఫల్య కేంద్రం

Opp. J.C. బ్రదర్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.

9391383922 / 30784818